

# రహస్య ప్రయాణం

యమ్. మురళీకృష్ణ

కారు పెద్ద జర్క్‌తో స్టేషన్ ముందు ఆగింది. కారుదిగి డ్రైవరుకు వంద రూపాయల నోటు అందించాను.

“క్విక్ బండిలో సామానుకూడా తీసుకురా”

ప్లాట్‌ఫారం మీదికి దాదాపు పరుగెత్తాను. మామగారు వెనకే ఆయాస పడుతూ వస్తున్నారని తెలుసు. నిజానికి ఆయనకి యింత శ్రమ కలిగించడం యిష్టంలేదు. ‘కారులో వెళ్ళండి’ అంటే ఆయన యిష్టపడలేదు. ఈబండికే మదరాసు వెడతానని భీష్మించుకు కూర్చున్నారు.

గంట మ్రోగుతోంది. వాచీచూసుకున్నాను. యింకా రెండు నిముషాలే టైం వుంది. రణగొణ ధ్వని. ఒకటే కోలాహలం. శత్రుసైన్యాన్ని చీల్చుకుని ముందుకు పోతున్న వీరుడిలా అడ్డు వచ్చిన జనాన్ని తప్పుకుని ఫస్ట్ క్లాస్ దగ్గర ఆగాను. ఆయాస పడుతున్న మామగారి బృహత్కాయానికి సాయపడి వారిని కంపార్టుమెంట్ లోకి చేర్చాను.

డ్రైవరు సామానులతో అప్పుడే వచ్చాడు. టికెట్, కొంత చిల్లర నాచేతిలో వుంచి వినయంగా తప్పుకు నుంచున్నాడు. టికెట్ మామగారికిచ్చాను. డ్రైవరు సామాను లోపల పెట్టి వచ్చాడు. గార్డు విజిల్ వేశాడు. రైలుభారంగా కదిలింది.

‘మరి వుంటానోయ్—అమ్మాయి జాగ్రత్త—వుత్తరాలు వ్రాస్తూ వుండు.’

నవ్వాను—అన్నీ మామూలు మాటలే. అమ్మాయి జాగ్రత్త గురించి అందరి మామలు అల్లుళ్లకు తరతరాలనుంచీ చెప్తున్న మాటలే.

రైలుతో బాటు కొంత దూరం నడిచి చెయ్యి వూపుతూ ఆగిపోయాను.

రైలు స్టేషన్ దాటి పోయిన తర్వాత జేబులోంచి సిగరెట్ పాకెట్ తీశాను. ఒక్క సిగరెట్టే వుంది. డ్రైవర్‌కి పదిరూపాయల నోటిచ్చి రెండుపాకెట్లు తెమ్మని సిగరెట్ వెలిగించాను. రిజెంట్‌సిగరెట్ ఫస్ట్‌క్లాస్ సిగరెట్టు. మామూలు మనుష్యులకు అందుబాటులో లేని సిగరెట్. ఇంత ఖరీదైన సిగరెట్ కాల్చే అదృష్టాన్ని ప్రసాదించిన మామగారికి కృతజ్ఞత చెప్పుకోవటం కర్తవ్యం. ఒక్కసారి కళ్ళు మూసుకున్నాను. ఆయన నాకుపిల్లని మాత్రమే యివ్వలేదు. లక్షలు ఖరీదు చేసే వ్యాపారాన్ని అప్పగించారు. ఆవ్యాపారాన్ని స్వశక్తితో నాలుగింతలు చేసిన దక్షత చూపిన మామగారు వ్యాపారాన్ని పూర్తిగా నాకప్పగించి మద్రాసులో సొంత భవనంలో రెస్టుతీసుకుంటున్నారు. ఈనాడు నాచేతిమీదుగా కొన్ని లక్షల వ్యాపారం నడుస్తూంది. పిలిస్తే పలికే నౌకర్లు ఓహ్!

డ్రైవరు పిలుపుతో ఆలోచనల్లోనుంచి తేరుకున్నాను.

“రిజెంట్ సిగరెట్లు ఎక్కడా దొరకలేదు సార్!”

“‘పాస్పెస్’ చప్పురకం సిగరెట్లు తప్పయిక్కడేం దొరకవు— ఆల్‌రైట్—కారు రెడీచెయ్”

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యుల వారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్,
మదరాసు-17

రు. 2790/- వరకు
సంపాదించండి.
పెట్టు బడి లేకుండా మా కో—ఆపరేటివ్ స్కీము ప్రకారము 3 నెలలలోగా సంపాదించండి. వివరములకు వ్రాయుండి
M. M. C. SCHEME (WAP)
5A Ansari Road, Delhi-6

పుస్తకములు
5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కొకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) మంజుల పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13, Aligarh.

ఉచితము! ఉచితము !!
తెల్లమచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం,కొన్నిరోజుల్లోనే సమూలంగా నాశనం చేయు శక్తిగలది. ఉచితంగ ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకిలీచూచిమోసపోకండి
Western India Co. (V. N.)
P. O. Katri Sarai (Gaya)

# శ్యామలాపకరణం...

పది రూపాయల నోటిచ్చి డ్రైవరువెళ్ళాడు.

ఒక్కసారి పీల్చి సగం పైగావున్న సిగరెట్టును అవతల గిరవాటు చేశాను. వాడెవడో అడుక్కు తినేవాడు ఆశతో ఆసిగరెట్టును తీసుకున్నాడు—

ఛీ— వెధవ మనుష్యులు— వాడిని పిలిచి ఆసిగరెట్టు పారెయ్యమన్నాను" జేబులోంచి రూపాయినోటు తీసి వాడిమీద విసిరేశాను. దాన్ని తీసుకొని రెండు చేతులూ ఎత్తి దండం పెట్టాడు.

"గెటవుట్" అన్నాను అసహ్యంతో.

వాడు బిక్క మొహంతో పరుగెత్తాడు.

సరిగ్గా అప్పుడు చూచాను మెట్లుదిగివస్తున్న అతన్ని. నే నెంత కాదనుకున్నా రామారావుని ఎలా మర్చి పోతాను.

నాకు పెళ్లినేకొంచెం లావయ్యాడు. అంతకన్న మరేం తేడా లేదు. అదే అందమైన మొహం అదే ఎర్రటి ఛాయ.

నాలుగేళ్ల కితం కాలేజీలో చదువుకుంటున్న రోజులు. అప్పటిఅమ్మాయిలూ—అవును—శ్యామల— పదిమంది మధ్యా నన్ను అవమానించి రామారావుని ప్రేమిస్తున్నట్లు నటించి చివరికి అతనికీ అందకుండా పోయిన శ్యామల—ఎక్కడుందో—యీ పాటికి పెళ్లిచేసుకుని పిల్లల్ని కంటూవుంటుంది. ఎంత అందంగా వుండేది ! రామారావుమూలంగానే నాకు అందకుండాపోయింది.

అందుకే రామారావంటే నా కిష్టంలేదు. పైగా జెలసీ గూడానేమో!

శ్యామలతో పరిచయం అయినరోజు నా కింకా గుర్తుంది. ఆ రోజు కాలేజీలో "స్త్రీ విద్య" అనే విషయంగురించి డిబేట్. నేను స్త్రీకి విద్య అనవసరమనీ— చదివినా, యిల్లు చక్కబెట్టుకునే పాటి చదువు చాలనీ వాదించాను.

శ్యామల స్త్రీకి విద్య అవసరమనీ సహేతుకంగా నిరూపిస్తూ వాదించి గెలిచింది.

ఆ ఓటమి నా కేమీ విచారాన్నీ, చింతనూ కలిగించలేదు. ఎందుకంటే ఆ సంఘటనే నన్ను శ్యామలకి దగ్గరగా తీసుకుని పోయింది.

అదే రోజు కాలేజీ వదలిన తర్వాత లైబ్రరీ హాల్లో ఏదో పుస్తకం వెదుకుతున్నాను.

"నమస్తే"— శ్యామల.

"నమస్తే" ఎదురు చూడని యీ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోతూ బదులు చెప్పాను.

శ్యామల ఏ విషయం గురించి మాట్లాడుతుందో నాకు తెలుసు.

ఆమె డైరక్టుగానే ప్రశ్నించింది.

"ఇందాక మీరు డిబేట్‌లో మాట్లాడిన విషయం?"

"నా అభిప్రాయం విన్నారుగా" నేను ఏమాత్రం వెనక్కు తగ్గదల్చుకోలేదు.

"అయితే నా అభిప్రాయాలతో మీరు ఏమాత్రం ఏకీభవించరా?"

"అంత సూటిగా అడిగితే చెప్పేస్తాను. కానీ నా వుద్దేశ్యంలో సామాన్య స్త్రీకి హైస్కూలు చదువు చాలు— వుద్యోగాలు చేసే ఆడవాళ్ళంటే నాకు యిష్టం లేదు. ఈ కాలేజీ చదువులు వుద్యోగాలకి పనికి వచ్చే అర్హతలకి తప్ప మరెందుకూ పనికి రావు. కష్టపడి వచ్చిన మొగవాడిని స్త్రీ తన అందచందాలతో, ముచ్చటైన మాటలతో హాయిని కల్గించాలి. తద్వారా తను ఆనందం పొందాలి.— మీరే చెప్పండి— యీ వుద్యోగాలు చేసే ఆడవాళ్లల్లో లాలిత్యంతో, ముచ్చటైన మాటలతో మగాణ్ణి ముగ్ధుణ్ణి చేయగల వాళ్లెంత మంది. ఆడది ఎప్పుడైతే పది మంది మగాళ్ల మధ్య తిరుగుతుంటుందో అప్పుడే ఆ లాలిత్యం పోతుంది. ఇంటికి రాంగానే విసుగు. అలసట— ఆవిడ్ని చూసి ఆయనకు విసుగు— యిద్దరూ యాంత్రికంగా జీవించటం. ఆమె వుద్యోగం చెయ్యటం పరిస్థితుల ప్రభావమే కావచ్చు. కానీ అలాంటి స్త్రీని భరించే శక్తి నా కుండదు"

"అయితే వుద్యోగం కొరకు కాకుండా కేవలం లోకజ్ఞానం కోసం స్త్రీ చదువుకోకూడదంటారా?"

"ఈ బి. ఏ. ల వల్ల, ఎమ్మేల వల్ల లోకజ్ఞానం వస్తుందంటే నేను చస్తే నమ్మను."

ఈ సంభాషణ యింకా ఎంతవరకూ సాగేదో కాని సరిగ్గా అప్పుడే శ్యామల స్నేహితురాళ్లు వచ్చారు. వాళ్లందరితో కలసి వెళ్లిపోతూ —

"ఏమైనా మీ అభిప్రాయంతో నేను ఏకీభవించ లేను. ఈ విషయం మీద మనం మరోసారి చర్చిద్దాం—మరి వుంటాను— నమస్తే" అన్నది.

ఈ సంఘటన తర్వాత శ్యామలతో పరిచయం మరికొంత ముందుకు సాగినా ఈ విషయం మీద మాత్రం మళ్లీ మేం చర్చించ లేదు. ఆ తర్వాత మేం అనేక సార్లు కలిసాం. ప్రతిసారీ ఎంతో సరదాగా, చనువుగా మాట్లాడేది. కొన్ని సంఘటనల్లో శ్యామల మరీ "నా దగ్గరగా వచ్చేసిందా!" అని భ్రమ కలిగేది.

ముఖ్యంగా ఆ ఆదివారం నాడు బీచి దగ్గర సంఘటన నేను మర్చిపోలేను.

ఆ రోజు సాయంత్రం స్నేహితులందరం బీచికి వెళ్లాం. బీచిలో దూరంగా గులాబీ రంగులో మెరిసిపోతూ శ్యామల కనిపించింది. ప్రక్కనే వాళ్ల తమ్ముడున్నాడు. ఎవరుమాత్రం చూపు మరోవైపు త్రిప్పుకోగలరు. అందరి కళ్లూ శ్యామల మీదే. వయ్యారంగా నడుస్తూ తనే మా దగ్గరికి వచ్చింది నవ్వుతూ. అందరినీ పలకరించి నా ప్రక్కనే కూర్చుంది. ఎంతగర్వం నాకు! మెరిసి పోయే ఆ అందం ముందు మాట లేం కదులుతాయి?— ఎవ్వరూ మాట్లాడడం లేదు. అందరూ శ్యామల అందాన్ని కళ్లతో త్రాగేస్తున్నారు.

తర్వాత కొంతసేపటికి శ్యామలగారు బాగా పాడుతారు అని ఎవ్వరో అంటే పాడమని అందరూ పట్టుబట్టారు. శ్యామల నవ్వుతూ నా వంకచూచింది. "ప్లీజ్" అన్నాను. శ్యామల పాడింది. ఆ పాట తాలూకు చరణాలు ఎలా మర్చిపోతాను. "పది మందిలో నన్ను పాట పాడమని బలవంతం చేయకు స్వామీ" ఇంతకన్న యింకేం కావాలి నాకు?

ఆ రోజు రాత్రి నిద్రలేదు నాకు. కళ్లు మూసు కుంటే శ్యామలే కనుపిస్తోంది.

మర్నాడు కాలేజీలో స్నేహితులంతా నా అదృష్టాన్ని తెగ పొగిడి పారేశారు. నే నెంతో సంతోషించాను. శ్యామల తప్పకుండా నన్ను ప్రేమిస్తోందని రూఢి చేసుకున్నాను.

కానీ యిది కేవలం భ్రమ అనీ, శ్యామల నన్ను ప్రేమించటం లేదనీ, నన్ను భ్రమింప చేసిన సంఘటనలన్నీ కేవలం కాకతాళీయంగా జరిగినవనీ, వాటికి నేనే నాకు అనువుగా కొన్ని అర్థాలు ఆపాదించుకున్నానని కొద్ది రోజుల్లోనే గ్రహించవలసి వచ్చింది. పిటీ!

మా స్నేహ విచ్ఛిన్నానికి నాంది కాలేజీ ఎలక్షన్లలో జరిగింది. మా స్నేహితులంతా కలసి రామారావును నామినేట్ చేశారు.

అమ్మాయిల వోట్లన్నీ రామారావుకే వేయించాలనె నిర్ణయంతో నేను శ్యామలకి యీ విషయం చెప్పాను. శ్యామల నా మాటని అక్షరాలా పాటించటం వల్ల వాళ్ల వోట్లన్నీ అతనికే పడ్డాయి. అతను పెద్ద మెజారిటీతో గెలిచాడు.

ఆ మర్నాడు

"చాలా గొప్ప సాయం చేసారు" అన్నాను శ్యామలతో.

"ఎలాగయితేనేం, మీ ఫ్రండ్‌ని గెలిపించుకున్నారు., కంగ్రాట్స్" అంది నవ్వుతూ.

"అతను నాకేం పెద్ద ఫ్రెండ్‌కాదులెండి' అనుకోకుండా అంతా అలా జరిగి పోయింది. మీరు నా పరువు కాపాడారు"

"మనం మంచి వ్యక్తినే ఎన్నుకున్నాంగదా! అందుకు అందరం సంతోషించాలి"

"అతను మీకు తెలుసా?"

"అతను మా ఎదురింట్లోనే వుంటున్నాడు. చాలా మంచి వాడు."

రామారావుమీద ఆమెకు ఏర్పడిన యీ అభిప్రాయం కొద్ది రోజుల్లోనే ఆమె మనస్సులో పెద్ద వృక్షమై, అప్పుడప్పుడే ప్రేళ్లు వేసుకుంటున్న నా ప్రేమలతని తుంచి వేస్తుందని నేనుఅనుకోలేదు.

ఇది జరిగిన కొద్ది రోజులకే శ్యామల రామారావుతో కలసి తిరగటం కళ్లారా చూచాను. మొదట్లో నేను అంతగా పట్టించుకోలేదు. అయితే వాళ్ల విహారాలు మరి పదిరోజుల్లో శృతిమించిన వైనం స్నేహితుల ద్వారా తెలిసిబాధపడ్డాను. పైగా శ్యామల నాతో మాట్లాడటం తగ్గించింది.

రామారావును ఏమ్మైనా చేసే యాలని గూడా అనుకున్నాను— డర్టీ రాస్కెల్!

రామారావు అందగాడే కావచ్చు. అన్నింటిలోనూ అతను బ్రిలియంట్ అయితే అవ్వచ్చు—స్టూడెంట్ యూనియన్ నాయకుడే అవ్వచ్చు. అంతమాత్రాన ఆఫ్టరాల్ యీ పిల్లి రిజన్స్‌తో నాతో యింత దూరం వచ్చిన శ్యామల అంత తొందరగా మనసు మార్చుకునేంత బలహీనురాలా! నమ్మకం కలగటంలేదు. శ్యామలనే అడుగుదామనుకున్నాను. ఆఅవకాశం ఆరోజు సాయంత్రమే వచ్చింది. ముందు శ్యామలే పలకరించింది.

"నమస్కారం! యీ మధ్యమీరు అసలుమాట్లాడటమే మానేశారు."

హు! ఎంతవంగనాచి!

"మీతో ఒక విషయం మాటిగా మాట్లాడా లనుకుంటున్నాను".

"అడగండి"

"మీరు నన్ను ప్రేమిస్తున్నారా?"

శ్యామల మొహంలో రంగు మారింది!

"గాడ్ ! అలాటిదేమి లేదే!"

"అహ యిప్పుడుకాదు— యిదివరకు"

"ఇదివరకేకాదు—ఎప్పుడూగూడ మనం మంచి స్నేహితులం మాత్రమే!"

"అయితే మీరు నాతో యిన్నాళ్లూ ఎంతో చనువుగా—"

"ఏం? చనువుగా వుండ కూడదా? మన స్నేహంలో ఏనాడు మీతో అసభ్యంగా ప్రవర్తించానో గుర్తుచేసుకుని చెప్పండి చూద్దాం!"

"అసభ్యంగా ప్రవర్తించక పోవచ్చు— మన స్నేహానికి మరికొంత వయసు వచ్చిన్నాడు యీ ప్రశ్న అడిగి వుండాల్సింది. కాని రామారావునాకు ఆ అవకాశం యివ్వలేదు. నువ్వు యిప్పుడురామారావును ప్రేమిస్తున్నావు".

"నేను మిమ్మల్నీ రకంగా ఏనాడూవూహించలేదు. మీతో యింకా మాట్లాడుతూ కూచుంటే కలిగే ఫలితమేమిటో నాకు తెలుసు మనం మంచి స్నేహితులు గానే విడిపోదాం— గుడ్‌బై!"

నాకు యింత అవమానం జరుగుతుందనికలలో కూడా అనుకోలేదు. తర్వాత తర్వాత నామీదఅపేక విమర్శలు— నేను కాలేజీకి వస్తుంటే "భగ్నప్రేమికుడు" అని కొందరు—'శృంగభంగం' అయిందిటగా అని మరికొందరు—ఎలాగో భరించాను. కొన్ని రోజుల క్రితం యీ మనుష్యులే నన్ను ఆకాశానికెత్తి మాట్లాడారు ఫూల్స్.

అసలిదంతా రామారావు మూలంగానే జరిగింది. శ్యామల మంచిదే. అతనే ఆమె మనస్సుమార్చేశాడు. మాయ చేశాడు.

శ్యామల కాలేజీ మానేసిందనే వార్తకి సంతోషించిన వాళ్లలో నేను ప్రథముడ్ని. (బహుశా నేనొక్కడ్నే నేమో!) వాళ్ల నాన్నకి బొంబాయి బదిలీ అయిపోయింది. నన్ను దేవుడు కరుణించి అంత పని చేశాడు. థాంక్ గాడ్'.


## * ముద్దుకు విలువెంత? *

అబ్బాయిగార్ని చూస్తే ముక్కు, మూతి చూడ ముచ్చటగా వుంటాడు. అందుకనేగా నాన్నగారు అన్ని వేలు పోసి అంత మంచి మొగుణ్ణి కొని పెట్టేరు! చూడబోతే అబ్బాయిగారి స్టైల్సుకు లోటులేదు. సూటు, బూటు, చేతిలో సిగరెట్టు...అబ్బో! గుప్పు గుప్పుమని పొగ వదలుతుంటే మేఘాల మధ్య చంద్రుడిలా వుంటాడు. ముద్దాస్తున్నాడు గదా అని దగ్గరకెళ్తే—అబ్బ! పొగవాసన! ఎక్కడ కక్కిపోస్తానోనని భయం. ఎంత ప్రాణనాథుడైనా కక్కిపోస్తే కోపంరాదూ? మరి అంత డబ్బు ధారపోసి కొనుక్కున్న మొగుడితో ఆమాత్రం ముద్దు ముచ్చట తీర్చుకోపోతే ఎలా? నాన్నగారు పోసిన కట్నమంతా వృధా?

"అబ్బాయి చిన్నవాడు గాబట్టి సిగరెట్టుతో సరిపెట్టుకుంటున్నాడు. అదే నాన్నగారైతే తూటాలలాంటి చుట్టలకు తక్కువైతే నొప్పుకోరు. దీనికి ఒకటే చిటకా. అల్లుణ్ణి వక్కపొడి వాడమను. వాసూస్ వక్కపొడి వాడితే చుట్ట, బీడీ, సిగరెట్ మొదలైన మొగవాసనలు మన జోలికి రావు..." అంటుంది అమ్మ.

అమ్మ అనుభవం అక్షరాలా నిజం. వాసూస్ పరిమళ వక్కపొడి వాడితే కక్కులు కట్టేస్తాయి. కోరికలు ఫలిస్తాయి—అంటున్నదో కొత్త పెళ్లికూతురు. మీరేమంటారు?

Dr·VASU PRODUCTS,Phone:53111,Hyderabad-27·

1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండు నెలలో జరుగు



ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, పర్మీనుతో ప్రమోషన్ కి ట్రాన్సుఫరు, పెళ్లి, జననం, వివాహ సుఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజి అదనం. కడపటి మా వినతుపి, పొందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 86, JULLUNDUR CITY.

కొత్త సవరణలతో ఇప్పుడే ప్రచురింపబడినది.

'A PRACTICAL GUIDE TO ANDHRA PRADESH TRAVELLING ALLOWANCE RULES (Second Edition)

రచయిత: శ్రీ కే. రమణ స్వామి
అకౌంట్సు ఆఫీసర్, ఏ.జి.ఎస్. ఆఫీస్.
ప్రతులకు: కే. రమణస్వామి,
6—3—609/18, ఆనంద నగర్,
హైదరాబాదు—4.
ధర: రూ. 3/— పోస్టేజి అదనం.

ఏజెంట్లు కావలెను

30% కమిషన్‌మీద ప్రఖ్యాత "ఎస్కార్ట్" 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సి



స్టర్లు విక్రయించుటకు ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, శాంపిలు ట్రాన్సిస్టర్ కై నేడే వ్రాయండి.

JAPCO, (APWM-27)
P.O. Box 1382, Delhi—6.

ఉత్తరాలు రాసేవారికి మనవి: ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒకవయిపుననే రాసి ఉండాలి. రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే రాయాలి. వీలయినంత దాకా ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

# శ్యామలాప్రకరణం...

రామారావుకి కనీసం చెప్పయినా వెళ్లిందో లేదో!—ఏమో! శ్యామల వెళ్లిపోయిం తర్వాత రామారావు ఏదైనా అఘాయిత్యం చేస్తాడేమో (కథల్లోలాగా) లేక తను కూడా కాలేజీ మానేసి బొంబాయి వెళ్లిపోతాడేమో అని అనుకున్నవారంతా ముక్కుమీద వేలేసుకున్నారు.

వాళ్లనుకున్నదేమీ జరుగలేదు.

రామారావు నిక్షేపంగా, తన కేమీ జరగనట్లుగానే తన చదువు ఏదో చదువుకుంటూ ఆరోగ్యంగా ఉన్నాడు.

సరిగ్గా యీ సమయంలోనే నా జాతకచక్రం తిరిగింది.

మా మామయ్య వాళ్లమ్మాయికి వరాన్వేషణ నిమిత్తం మా యింటికివచ్చి, నన్ను చూచి మెచ్చుకుని జానకిని నాకిచ్చి పెళ్లిచేసి లక్షల మీద నడుస్తున్న వ్యాపారాన్ని నా కప్పగిస్తానని, వెంటనే వచ్చెయ్యమన్నాడు. అమ్మ అంగీకరించింది. కాలేజీ జీవితానికి స్వస్తి పలికి మామయ్యతో వెళ్లిపోయాను.

శ్యామలతో నా పరిచయం పెళ్లివరకు రాకుండా వుండటమే మంచిదేమో! శ్యామలని పెళ్లి చేసుకుంటే నాకు యిప్పటి యీ హోదా ఉండేదికాదు. కానీ శ్యామల అందం. నిజానికి శ్యామల అందం ముందు నా హోదా, నా సంపతి అన్నీ ఎందుకూ పనికిరావు. హు!—ఎంత అందమయిన దయితేనేం, వూసరవెల్లి. రామారావు, ఘాటుగనక అంత కష్టపడి ప్రేమించి శ్యామలని దక్కించుకోలేకపోయాడు. అతను అడ్డు రాకుండా వుంటే శ్యామల తప్పకుండా నాకు దక్కి ఉండేది!

కెనెడియన్ రైలు యింజను కూతతో గతం లోంచి తేరుకుని ప్రస్తుతంలో పడ్డాను.

కథానాయకుడుకోసం చుట్టూ చూశాను. ఢిల్లీ వెళ్లే రైలు దగ్గర ఆగివున్నాడతను. అవతారం చూస్తుంటే నిరుద్యోగిలా పీకపించి ఉన్నాడు. అతి సామాన్యమైన దుస్తులు. సెలవు రోజున మా డ్రైవరు తొడిగే బట్టలు. బహుశా బి. ఎ. పూర్తి చేసే వుంటాడు. లేదూ విరహంతో చదువు మానేసి....ఈ వూహాకే నవ్వుకున్నాను. కానివ్వు అతన్ని ఏడిపించాలి. ఏ శ్యామల మూలంగా నేను అల్లరి అవటానికి అతను కారణం అయ్యాడో, ఆ శ్యామలని గురించి నీచాతినీచంగా చెప్పి అతన్ని ఏడిపించాలి. అతని బతుకు నేనెంత ఈసడించుకుంటున్నానో తెలివిగా చెప్పాలి. అప్పటికిగాని నా కసి తీరదు.

ముఖానికి నవ్వు పులుముకుని ఎవరికోసమో చూస్తున్నట్టున్న రామారావు భుజంమీదతట్టాను. ఢర్టీ—నా చెయ్యి మాసిపోయిందేమో!

"హలో" రామారావు ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు.

"హలో—హలో" గుర్తించిన వెంటనే షేక్ హాండ్‌కోసం చేతి నందించాడు.

తప్పలేదు. మర్యాదకోసం నా చేతిని ముందుకు చాచాను.

"బాగున్నారా"

"ఎక్సలెంట్‌గా ఉన్నాను—లక్షలమీద వ్యాపారం చేస్తున్నాను. రెండు కార్లు—పదిమంది నౌకర్లు—రాబోయే ఎలక్షన్సులో నామినేషనూ"

"ఓహో—ఐయాం హాపీ!"

ఠీవిగా చెప్పాను.

మొహం ముడుచుకుంటాడనుకున్నాను. నవ్వుతాడే ఫూల్.

"బాగుంది—సో—వాట్ ఎబౌట్ ది అన్లవెడ్—నువ్వు పెళ్లి చేసుకున్నారా"

"ఒక దేవతని"

నే—మళ్లీ నవ్వుతాడేమిటి. ఏడ్వవలసిన సమయాల్లో కూడా నవ్వగల డితను—యింకేం చేయగలడులే. ఏమైనా కొంచెం రిలీఫ్‌గావుంది.

అలవాటు ప్రకారం సిగరెట్టుకోసం జేబులో చెయ్యి పెట్టాను. సిగరెట్లు లేవు. నాన్‌సెన్స్—యిలాటి సమయాల్లో సిగరెట్లు లేకపోవటం యిబ్బందిగా వుంది.

"అదృష్టవంతులు"

పైకి నవ్వుతున్నా లోపల నా అదృష్టాన్నిగురించి ఏడుస్తుంటాడు.

"మీ బండికి యింకా చాలా టైం వుందికాని అలా కాంటీన్‌వరకు పోదాం—యివాళ మీ కాఫీ గెస్టుగా ఉండాలనిపిస్తోంది."

కనీసం యితనితో అయిదు రూపాయిల ఖర్చు పెట్టించాలి. ఆ దెబ్బతో వీనపుడు కృంగిపోవాలి. అసలు జేబులోవుంటే.

"మిలియనీర్ గారు నాకు గెస్టా!—నోనో, మీరు నాకు హోస్టుగా ఉండదగ్గవారు."

బయట పడిపోయాడు రాస్కెల్—యిలాంటి వెర్రి పీనుగుల్ని పడగొట్టటం ఎంతసేపు?

కేంటీన్‌కి వెళ్లాం. ఖరీదైన ఐటమ్స్ ఆర్డర్ చేశాను ఠీవిగా.

"చాలా కాలం తర్వాత కలిశాం కదూ"

"దగ్గర దగ్గర నాలుగేళ్లయిందనుకుంటాను" అన్నాడు.

"అది సరే— శ్యామల గుర్తుందా? మర్చిపోయావా?"

నవ్వుతున్నాడు. వాడికి దొక్కటే చాతవును!

"ఈమధ్య లేచిపోయింది తెలుసా" రహస్యం చెబుతున్నట్టుగా చెప్పాను. కట్‌లెట్ కొరికేవాడల్లా ఒక్కసారి ఆగి నా మొహంలోకి చూశాడు. మళ్లీ మామూలు నవ్వే!

"ఎప్పుడటని?"

వెధవ ప్రశ్న—ఎప్పుడైతే ఏమిటిని—విడమేనా—ఎవరా వెధవ అని అడగాలికాని.

"సరిగ్గా సంవత్సరం క్రితం."

"యింతకీ ఎవడుట ఆ అదృష్టవంతుడు"

"ఎవడో సాయిబ్బు—" వాళ్ళ యింటి కెదురుగా వుండేవాడు. ఇంటి ఎదురుగావున్న సన్నిహితంతో ప్రేమాయణం సాగించటం దానికి అలవాటేగా."

"లతలూ—లతాంగులూ అందుబాటులో వున్న ఆధారాన్నే ఆసరాగా చేసుకుంటారుటగా"

వెధవ సమర్థన—యింకా దాన్ని వెనకేసుకొస్తు

న్నాడు. "అదికేవలం సీమెత వరకే. అయినా శ్యామలకీ అదేం రోగం— కనీసం తండ్రిహోదా గౌరవాలు కూడా చూడకుండా. అసలుదానిగుణం మంచిదికాదోయ్! —నీకో రహస్యం చెబుతున్నాను విను—శ్యామల ఒకసారి నాకు—"

"లొంగిపోయిందా"

"హు ఆమాత్రం వూహించలేవా?—అన్నీ నానోటిలోనే చెప్పించాలనా?"

"గాడ్! నిజమా!"

"ఏం—ఎందుకాశ్చర్యం—అలాటి దానికోసంపడి చస్తావేమో అని విచారిస్తున్నావా?"

"అబ్బే —అదేంలేదు—శ్యామల గుణం నాకు తెలియదు గనుకనా"

"నన్నడిగితే నీకేం తెలియదు— అదిపచ్చి....."

'చాలిక ఆపవోయ్—నాకు బండిటైంఅయి పోయింది. అదిగో గార్డు విజిల్ వేస్తున్నాడు. యీసారి వచ్చినప్పుడు తప్పకుండాశ్యామలగురించి వింటాను. నువ్వు చెప్పే అవాకులూ, చవాకులూ అన్నీ శ్రద్ధగా వింటాను"

ట్రైనువద్దకి పరుగెత్తాను.

అవాకులూ—చవాకులూ— ఏడిశాడు— ఆ మాత్రం కూడా గ్రహించలేనా? అదిసరే. అక స్మాత్తుగా నికపవన ప్రయోగం లోకి దించాడే మిటి? నాన్ సెన్స్.

ఫస్టుక్లాస్ కంపార్టుమెంటు లోకి ఎక్కాడేమిటి యిలాంటి వాళ్ళకి సిగ్గూ, ఎగ్గూ వుండదు.ఏమెండ కాగాడుగు. ఏ చెకింగ్ వాడో వస్తే మెదలకుండా సరెండర్ అయిపోతాడేమో.

కదులు తున్న ట్రైను లోంచి చెయ్యివూపు తున్నాడు. నేను మాత్రం రెస్పాన్సు యివ్వలేదు వెయిటర్ని పిలిచి వున్నవాటిలో ఖరీదైన సిగరెట్ పాకెట్ తెమ్మన్నాను. గోల్డ్ ఫ్లాక్ తెచ్చాడు. ఇది కూడా జనతా సిగరెట్టయిపోయింది. లక్ స్ట్రైక్ వసుచేవ్వడంతటివాడు......' సిగరెట్ వెలిగించాను బిల్ నిమిత్తం అయిదు రూపాయల నోటు ప్లేటులో వదలి నమస్కారం చేస్తున్న వెయిటర్నినిర్ల క్ష్యంగా చూస్తూ బయలు దేరాను.

డ్రైవరు నాకోసం వెయిట్ చేస్తూవుంటాడు. సిగరెట్ పీలుస్తూ చకచక అడుగులు వేస్తున్నాను. వెనకనుంచి చప్పట్లు వినిపిస్తుంటే ఎవరా అని వెనక్కి తిరిగాను.

చాటంత మొహం చేసుకుని కనకంగాడు వస్తు న్నాడు.

"కమాన్—యూ—"

"అంతేలేరా — చిన్నవాళ్ళమీద పెద్దవాళ్ళకి ఎప్పుడూ నిర్లక్ష్యం వుంటే వుండచ్చుగాక— కాని స్నేహితులపట్ల అది కొంచం సవరించబడాలి. లేకపోతే యింకా స్నేహానికి అర్థం ఏమిటి చెప్పు వా మొహం."

"నీ మొహానికేంగాని యింతకీ విషయం ఏమిటి"

"నువ్వేమో పెద్ద లక్షాధికారివయ్యావు. ఎంత పిలిచినా—చప్పట్లు కొట్టినా పలకవు. యికె ఏడేమో పెద్ద ఆఫీసరు. కావలసినంతమంది నౌకరు స్వైగా కోరుకున్న అప్సరసలాంటి భార్య. యింకా యీ మామూలు భూమ్మీద నడుస్తున్న మేమెందుకు కనిపిస్తాం."

"యింతకీ వాడెవడో చెప్పి ఏడవ్వోయి."

"యింకెవరు—రామారావు. వాడు ట్రైను ఎక్కు తుంటే విష్ చేసాను. నా మొహమన్నా చూస్తేగా. కాంటీన్లో ఎవడినో చూస్తూ చెయ్యి వూపు తున్నాడు."

"రామారావు ఆఫీసరా! ఏమిట్రా నువ్వనేది?"

"అవును—నీకు తెలియదా—మామూలు ఆఫీ సరుకాదు. ఆఫీసర్లకి ఆఫీసరు. వెయ్యి రూపాయల వరకు జీతం కాబోలు."

"మరి.....ఆ మాసిపోయిన బట్టలు—అమాయ కుడిలా ఆ పోజు."

"అంటే టెరిలిన్ సూటు వేస్తేనేగాని ఆఫీ సరుకాడా? అతను మొదటినుంచీ నిండుకుండని అందరికీ తెలిసిందేగా."

"మరి కోరుకున్న భార్య అన్నావు"

"అవును—శ్యామలా వాడూ ప్రేమించుకున్నా రుగా"

"అయితే....."

గుండె వేగంగా కొట్టుకుంటోంది. వినబోయే మాటకు గుండె దిటవు చేసుకోటానికి ప్రయ త్నిస్తున్నాను. ఆ మాట వాడు చెప్పనే చెప్పాడు.

"శ్యామలని వాడు పెళ్ళి చేసుకున్నట్టు నీకు తెలియదా వోహ్హా!— నువ్వు చదువు మానేసి వెళ్ళిపోయావుకదూ. నువ్వు మానేసిన రెండు నెల్ల తర్వాత యీ పెళ్ళి జరిగింది. పెళ్ళయిన తర్వాత కూడా వాడు కాలేజీలో చదివాడు. అదేమిటిరా అలా అయిపోతున్నావు.....అరె"

"యూ—డెవిల్—గెటవుట్ ఫ్రం హియర్"

చుట్టు ప్రక్కల జనం అంతా వాడ్నే చూస్తున్నారు. అంతగట్టిగా నేను ఎప్పుడూ అరచి వుండను. పెద్ద పెద్ద అంగలువేస్తూ కారు దగ్గరకు వెళ్ళాను.

నా అవతారం దూరంనుంచే చూచి డ్రైవరు కంగారుపడి డోరు తెరచి పట్టుకున్నాడు. స్టీరింగ్ దగ్గర కూర్చుని స్టార్ట్ చేసాను.

కంగారుగా వెనక డోర్ తెరచి ఎక్కబోతున్న డ్రైవరు కారు కదలటంవల్ల క్రింద పడ్డాడు. దెబ్బ కూడా తగిలిందేమో! ఐ డోంట్ కేర్!— వెనకనుంచి కారు ఆపమని జనం గోల చేస్తున్నారు. ఐ స్టిల్ డోంట్ కేర్!—

కనకంగాడు వెనక పరుగెత్తి వస్తుండటం కూడా విషన్ మిర్రర్లోంచి కనిపిస్తోంది. నేను కారు ఆపలేదు. వేగం పెంచాను. ఎటు వెళ్ళాలో, ఎక్కడికి వెళ్ళాలో తెలియటంలేదు. సరాసరి సిని రంగ్ దగ్గర ఆపాను. కారు ఆపి థియేటర్లోకి నడిచాను తూలుతూ. నన్ను బాగా తెలిసిన ఆ గేట్ కీపర్ నమస్కారం చెబుతూ డోర్ తెరిచాడు. నో అయిదు రూపాయల నోటు అతనిముందు విసి రేశాను. "గెట్ మి టికెట్" అని లోపలికి నడిచాను. సీట్లో కూర్చున్నాను. ఏమీ కనుపించటంలేదు. ఏదో రణ గొణ ధ్వనిగా వున్నట్టుంది.....గుండె చాలా బరువుగావుంది. తల పట్టుకున్నాను. నేను పొందిన యీ అవమానం—నేను ఫ్లాట్ అయిన తీరు రామారావు గొప్పతనం, మనస్సులో మెదులు తోంది....మళ్ళీ వాడి మొహం ఎలా చూడను.... కను కొలకుల్లోంచి జారిన కన్నీటి బిందువుల్ని రుమాలుతో అద్దుకున్నాను. "శ్యామలా నన్ను క్షమించు" అనుకున్నాను మనస్సులో. ●

